జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 19, మార్చి, 2026 11 పేజీలు



## గంభీరావుపేట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని
# తనిఖీ చేసిన కలెక్టర్

### రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి -కలెక్టర్ గరిమ అగ్రవాల్



**గంభీరావుపేట, మార్చి -18 (ప్రజా జ్యోతి) :** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీ హెచ్ సీ)లో కలెక్టర్ బుధవారం పరిశీలించారు. పలువురు రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇన్ పేషెంట్ వార్డులు, మందులు ఇచ్చే గది, స్టోర్ రూమ్, వ్యాక్సినేషన్ గది, ఎక్స్ రే గది, యునాని హాస్పిటల్, ఆసుపత్రి ఆవరణ అంతా పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉండాలని ఎంపీడీఓకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, జిల్లా వైద్య అధికారి రజిత, డీసీ హెచ్ ఎస్ రవీందర్, సర్పంచ్ మల్లుగారి పద్మ, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, డాక్టర్ సృజన్ సిహెచ్ఓ రమేష్ , డాక్టర్ వినయ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ వస్తువుల పట్ల వినియోగదారులకు
# అవగాహన అవసరం

### జిల్లా వినియోగదారుల కమిషన్ చైర్ పర్సన్ ఎస్.శ్రీలత.

2లో

**కరీంనగర్ బ్యూరో, మార్చి 18( ప్రజాజ్యోతి ) :** నకిలీ వస్తువుల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు సమయంలో నాణ్యత పరిమాణం బట్టి పరిశీలించాలని జిల్లా వినియోగదారుల కమిషన్ చైర్ పర్సన్ ఎస్.శ్రీలత అన్నారు.ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది. జిల్లా వినియోగదారుల కమిషన్ చైర్ పర్సన్ ఎస్.శ్రీలత ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## గుండెపోటుతో తండ్రి మృతి కన్నీటి మధ్య
## 10 వ తరగతి పరీక్ష రాసిన కుమారుడు ..



**ఎల్లారెడ్డిపేట మార్చ్ 18( ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో హృదయ విచారకర సంఘటన చోటు చేసుకుంది .స్థానిక బిజెపి క్రియాశీల కార్యకర్త అయిన చందుపట్ల రాజిరెడ్డి బుధవారం రోజున అకస్మాత్తుగా గుండెపోటుతో కన్నుమూయాగా ,ఈరోజు ఆయన కుమారుడు అక్షిత్ రెడ్డి పదవ తరగతి పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. తండ్రి అకాల మరణంతో కుటుంబం మొత్తం శోకసముద్రంలో మునిగిపోయింది. బంధువుల రోదనలు, ఇంట్లో నెలకొన్న విషాద వాతావరణ మధ్య అక్షరం రెడ్డి తీవ్ర మనోవేదనతో ఉన్నాడు .అయితే ఈరోజు హిందీ పరీక్ష ఉండడంతో, అతని భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ లతీఫ్ కుటుంబ సభ్యులను ఓదార్చే, విద్యార్థిని ధైర్యం చెప్పి పరీక్ష కేంద్రానికి తీసుకువచ్చారు .బాదం మోస్తూనే అక్షిత్ రెడ్డి పరీక్ష రాయడం అందర్నీ కలిసి వేసింది. కన్నీళ్లు ఆపుకోలేకపోయినా అతను పరీక్ష హాల్లోకి అడుగుపెట్టిన దృశ్యాన్ని అక్కడున్న వారిని భావోద్వేగానికి గురిచేసింది. ఈ ఘటన మనుషులను కలిసి వేస్తూనే కష్ట సమయంలో కూడా విద్యపై అంకితభావం ఎంతో ముఖ్యమని తెలియజేస్తుంది కుటుంబానికి ఇది తీరని లోటు కాగా అక్షిత్ రెడ్డి ధైర్యం మరియు పట్టుదల అందరికీ ఆదర్శంగా నిలిచింది.



# చీకటి బతుకుల్లో వెలుగులు నింపండి

### సంచార కుల, జాతుల ఆక్రందన

**చొప్పదండి, మార్చి 18(ప్రజా జ్యోతి) :** దేశ సంస్కృతిని, సాంప్రదాయాన్ని కాపాడుతూ గ్రామ గ్రామానికి తిరుగుతూ రకరకాల కళా ప్రదర్శనలు చేస్తూ రకరకాల కులవృత్తులు చేసుకుంటూ భిక్షాటన మీద ఆధారపడి జీవనం సాగించే సంచార జాతుల బతుకుల్లో వెలుగులు రావడం లేదు. గంగిరెద్దుల, బుడబుక్కల, దాసరి, కాటికాపర్లు తదితర పేర్లతో పిలువబడే ఈ జాతులు అభివృద్ధికి నోచుకోవడం లేదు. స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు సంచార జాతుల వారికి విద్య , ఉద్యోగ, రంగాల్లో ఒక్క శాతం కూడా రిజర్వేషన్ అందటం లేదు. సమాజంలో అందరిలాగానే తమ పిల్లలను చదివించాలని, ప్రయోజకులను చేయాలని ఆ జాతుల తల్లిదండ్రులు కలలు కంటున్నారు. అయితే ఇది కలగానే మిగిలిపోతున్నదని, విద్యాపరంగా కొంత అవకాశం లభిస్తున్నప్పటికీ ఉద్యోగ పరంగా అవకాశాలు అసలే లేవని ఆయా జాతుల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై రాజకీయంగా సామాజికంగా పోరాటానికి సిద్ధమవుతున్నారు. ఈ జాతులు ఇంతవరకు విముక్తికి నోచుకోలేదు. ఈ కులాలకు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి ఎన్ని కమిషన్లు, రికమండేషన్ లు చేసిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవు. సంచార జాతులను 1871 నుంచి 1952 వరకు నేరస్తులుగా, సంఘ విద్రోహులుగా ముద్ర వేసి అనగదొక్కారు.

2లో



2లో

# లంచం లంచం..

## శాఖల్లో అవినీతి హోరు

- కరీంనగర్ అర్బన్ ఎక్సైజ్ సీఐ రాము ఏసీబీకి పట్టివేత
- సీఐ స్నేహితుడు ఎస్టిజిగా పనిచేస్తున్న జక్కని వేణు అకౌంట్ కు లంచం ట్రాన్స్ఫర్
- కేవలం 12 రోజుల్లో నలుగురు లంచగొండులు అరెస్ట్
- లంచగొండులపై ఏసీబీ ఉక్కుపాదం

**కరీంనగర్ క్రైం,మార్చి 18,ప్రజాజ్యోతి :** ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి కొత్త రూపాల్లో విస్తరిస్తూ ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తోంది. ముఖ్యంగా ఆదాయ,ఎక్సైజ్,వర్క్స్ అండ్ అకౌంట్స్, ఎడ్యుకేషన్ వంటి కీలక శాఖల్లో లంచాల వ్యవహారం విపరీతంగా పెరుగుతున్నట్టు తాజా సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి.

# చీకటి బతుకుల్లో వెలుగులు నింపండి

మొదటి పేజీ తరువాయి

కేంద్ర స్థాయి విద్య ఉద్యోగ రంగాల్లో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్ కల్పిస్తే అందులో ఏబిసిడి వర్గీకరణ లేని కారణంగా ఓబీసీ లో ఉన్న బలమైన సామాజిక వర్గాల వారే రిజర్వేషన్లు తన్నుకుపోతున్నారు. దీంతో విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక రాజకీయ రంగాలలో అత్యంత దయనీయమైన స్థితిలో ఉన్న సంచార జాతులకు ఒక్క శాతం కూడా రిజర్వేషన్ అందడం లేదు. సంచార జాతులకు విద్య ,ఉద్యోగ ,రాజకీయ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞాపనలు చేసిన పట్టించుకోకవడం లేదని ఆయా జాతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. 1947 లో యునైటెడ్ ప్రావిన్స్ లో ఏర్పాటైన ఒక కమిటీ నివేదిక ఆధారంగా 1949లో శ్రీ అనంతశయనం అయ్యంగార్ అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు అయింది. దేశవ్యాప్తంగా "క్రిమినల్ ట్రైబ్" అనే యాక్ట్ ను రద్దు చేస్తూ వారి సంక్షేమం, పునరవాసం కోసం తగిన నిధులు కేటాయించాలని సిఫారసు చేశారు. తొలిదశలో పదేళ్లపాటు పథకాలను ప్రారంభించడం, అమలు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వ ,కేంద్ర ప్రభుత్వాలకు తగిన సూచనలు చేశారు. 50 శాతం రిజర్వేషన్లు మించకుండా సామాజిక వర్గాల అభివృద్ధి కోసం రిజర్వేషన్ వర్తింపజేయాలని అయ్యంగార్ కమిటీ నివేదిక ఇచ్చింది. ఈ మేరకు భారత ప్రభుత్వం సంచార జాతులపై ఉన్న క్రిమినల్ ట్రైబ్స్ రద్దు చేస్తూ జాతులను విముక్తి జాతులుగా గుర్తిస్తూ ఆమోదించింది. 1953 జనవరి 29న దేశంలో మొట్టమొదటి సారిగా వెనుకబడిన తరగతులపై శ్రీ కాక సాహెబ్ కాలేకర్ అధ్యక్షతన జాతీయ కమిషన్ నియమించారు. ఈ నివేదిక ఆధారంగా ఈ జాతులకు స్థిరమైన జీవితాన్ని అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని సిఫారసు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మానవతావాది వెన్నెలకంటి రాఘవన అధ్యక్షతన 1962లో ట్రైబల్ ఎంక్వయిరీ కమిటీ ఏర్పాటు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంచార ,అర్ధసంచార, విముక్త జాతులను గుర్తించి ఎస్టీ జాబితాలో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ జాతులను పట్టించుకున్న దాఖలాలు లేవు. 1965 లోకూరు కమిటీ పేరుతో షెడ్యూల్ కులాలు ,షెడ్యూల్ తెగలు జాబితా సవరణ కోసం భారత ప్రభుత్వం బి ఎన్ అధ్యక్షతన ఒక సలహా కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇచ్చిన నివేదికలో ఎస్సీ, ఎస్టీ ఓబీసీ జాబితాలో ఉన్న సంచార విముక్తి జాతులకు ఆయా జాబితాల నుండి తొలగించి ప్రత్యేకంగా సంచార విముక్తి జాతులకు అందరికి కలిపి ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని సూచించింది.జాతులుగా కాకుండా కులాలుగా గుర్తించాలని లోకూరు కమిటీ కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. 1980లో బీపీ మండల్ అధ్యక్షతన వెనుకబడిన తరగతుల రెండవ జాతీయ కమిషన్ ఏర్పాటు చేశారు. ఈ కమిషన్ నివేదికలో సంచార విముక్తి జాతులకు రాజ్యాంగం ద్వారా పొందవలసిన ఫలాలు అందడం లేదని స్పష్టంగా తెలిపారు. ఈ జాతులను రాజ్యాంగంలో చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. 2002 మార్చి 31వ తేదీన జస్టిస్ వెంకటాచలయ్య కమిషన్, ఎం ఎన్ అధ్యక్షతన జాతీయ కమిషన్ ఒక నివేదికను తయారుచేసింది. షెడ్యూల్ కులాలు ,షెడ్యూల్ తెగలు ,వెనుకబడిన తరగతుల జాబితాలో సంచార విముక్తి జాతులు ఉన్నప్పటికీ ఫలితం లేదని తేల్చారు. ఆయా జాబితాలో ఉన్న బలమైన సామాజిక వర్గాల వారు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన కారణంగా వారి రిజర్వేషన్ల ఫలాలను సంచార విముక్తి జాతుల వారు పొందలేరని పేర్కొన్నారు. సంచార జాతులను ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ జాబితాల నుండి తొలగించి ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. కాగా 2005 మార్చి 14వ తేదీన దేశ సంచార విముక్తి జాతులపై చైర్మన్ బాలకృష్ణ రేణుకే అధ్యక్షతన జాతీయ కమిషన్ నియమించారు. ఈ కమిషన్ భారతదేశ వ్యాప్తంగా అధ్యయనం చేసి 2008 జనవరి 30 తేదీన కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. సంచార జాతులను భారత రాజ్యాంగంలో చేరుస్తూ వారికి ప్రత్యేకంగా 10 శాతం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో కల్పించాలని పేర్కొంది. కానీ ఇంతవరకు సంచార జాతుల సమస్యలపై ఎన్ని కమిషన్లు ,నివేదికలు కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన పట్టించుకున్న దాఖలాలు లేవని ఆయా వర్గాల ప్రజలు వాపోతున్నారు. కాగా 2015 లో ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో జికురాంజి దాతే అధ్యక్షతన ఒక జాతీయ సంచారజాతీయ కమిషన్ ఏర్పాటు చేశారు. కానీ ఇంతవరకు చర్యకు కూడా తీసుకురాలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 1962లో శ్రీ అనంత రామన్ చైర్మన్గా ప్రథమ బీసీ కమిషన్ ఏర్పాటు చేస్తే ఆ కమిషన్ ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వెనుకబడిన వర్గాలతో సంచార ,అర్ధ సంచార, విముక్తి జాతులను కలిపి బీసీ జాబితాలో చేర్చింది. అయితే బీసీఏ జాబితాలో 54 కులాలు ఉంటే అందులో సంచార జాతులు కులాలు 36 ఉన్నాయి. బీసీఏ కి ఏడు శాతం రిజర్వేషన్ ఇస్తే అందులో కొన్ని బలమైన సామాజిక వర్గాలు ఉన్న కారణంగా ఆ రిజర్వేషన్ ఫలాలు సంచార జాతుల వారు పొందలేకపోతున్నారు. ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రుల ఆధ్వర్యంలో పార్లమెంట్ సభ్యులు, రాజ్యసభ సభ్యులు కలిసి 2008 సంవత్సరంలో సంచార జాతుల జాతీయ కమిషన్ చైర్మన్ బాలకృష్ణ రేణుక ఇచ్చిన నివేదికను పార్లమెంట్లో సమావేశంలో ప్రవేశపెట్టాలని వారు కోరుతున్నారు. సంచార విముక్తి జాతులను రాజ్యాంగంలో చేరుస్తూ విద్యా, ఉద్యోగ ,రాజకీయ రంగాలలో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# నకిలీ వస్తువుల పట్ల వినియోగదారులకు అవగాహన అవసరం

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోదారులు కొనుగోలు సమయంలో వస్తువు నాణ్యత పరిమాణం ఉత్పత్తి గడువు తేదీ తదితర వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. వినియోగదారులు వస్తు సేవలో లోపాలపై తమ ఫిర్యాదును రెండు సంవత్సరాల లోగా తెలియజేయాలని అన్నారు. ఈ జాగృతి పోర్టల్ లో ఫిర్యాదును ఫైల్ చేయాలని తెలిపారు. జరిగిన నష్టం రసీదులు తదితర వివరాలన్నీ పొందుపరుస్తూ ఎంత నష్టపరిహారం కోరుతున్నారనే వివరాలు తెలియజేయాలని పేర్కొన్నారు. వినియోగదారుల కమిషన్ నుండి నోటీసు పంపిన 30 రోజుల్లోగా సంబంధిత సంస్థ సమాధానం ఇవ్వాలని తెలిపారు. 50 లక్షల రూపాయల లోపు ఫిర్యాదులు జిల్లా పరిధిలో, రెండు కోట్ల రూపాయల లోపు రాష్ట్ర కమిషన్ పరిధిలో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, పౌరసరఫరాల సంస్థ డీఎం రజనీకాంత్, వినియోగదారుల ఫోరం నాయకులు, ఎన్జీవోల బాధ్యులు పాల్గొన్నారు.



# లంచం లంచం...శాఖల్లో అవినీతి హోరు

మొదటి పేజీ తరువాయి

అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దాడులు, నిఘా చర్యలు కఠినతరం చేసినప్పటికీ, కొందరు అధికారులు మాత్రం లంచాల దారిని వదలడం లేదు. గత 12 రోజుల్లోనే నలుగురు ప్రభుత్వ ఉద్యోగులు ఏసీబీకి చిక్కడం జిల్లాలో సంచలనంగా మారింది.ఇది ఒకటో రెండో ఘటన కాదని, వ్యవస్థలో అవినీతి బలంగా వేరూరిందనే సంకేతంగా విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఎక్సైజ్ శాఖలో లంచం, ఏసీబీ చేతుల్లో పట్టివేత

బుధవారం కరీంనగర్ అర్బన్ ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న అధికారి గుండేటి రాము,అతని స్నేహితుడు ఓబులాపురంలో ఎస్బీజిగా పనిచేస్తున్న జక్కని వేణు లంచాలను తీసుకుంటూ ఏసీబీ బుధవారం అధికారులకు చిక్కారు. లంచాలను జక్కని వేణు అకౌంట్ కు యూపీఐ పేమెంట్ చేయించుకున్నారు.2019 నుండి 2024 ఫిబ్రవరి వరకు యూపీఐ లావాదేవీల ద్వారా జక్కని వేణుకు చెందిన ఎస్బిఐ,యుబిఐ ఖాతాలకు నగదును బదిలీ చేయించుకున్నారు. ఆ తరువాత ఈ డబ్బును ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గుండేటి రాము,అతని తండ్రి అకౌంట్లకు టీచర్ జక్కని వేణు బదిలీ చేశారు.ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కు బినామీగా వ్యవహరించినట్టుగా ఏసీబీ అధికారులు గుర్తించారు.దీంతో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గుండేటి రామును,టీచర్ జక్కని వేణులను అరెస్ట్ చేసి కరీంనగర్ ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు.సాధారణంగా మద్యం అనుమతులు, లైసెన్సులు, కేసుల వ్యవహారాల్లో ఎక్సైజ్ శాఖలో అవినీతి ఆరోపణలు తరచూ వినిపిస్తుంటాయి. తాజా ఘటన ఆ ఆరోపణలకు మరింత బలం చేకూర్చింది.

## బ్యాంక్ ఖాతా ద్వారా భారీ లంచం - కొత్త పద్ధతులు

ఈ నెల 16న వెలుగులోకి వచ్చిన మరో కేసు ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి కొత్త రూపాన్ని బయటపెట్టింది. కరీంనగర్ వర్క్స్ అండ్ అకౌంట్స్ జాయింట్ డైరెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్గా పనిచేస్తున్న ఈగల మధుసూదన్ నేరుగా నగదు తీసుకోకుండా బ్యాంక్ ఖాతా ద్వారా లంచం స్వీకరించడం సంచలనంగా మారింది. రూ.14,77 లక్షల లంచం తీసుకున్నట్టు ఏసీబీ దర్యాప్తులో తేలింది. ఇది అవినీతి పద్ధతులు కూడా కాలానికి అనుగుణంగా మారుతున్నాయని సూచిస్తోంది.

## తహసీల్దార్ కేసు -- కోట్లలో అక్రమాస్తులు

ఈ నెల 7న గజ్వేల్ తహసీల్దార్ శ్రావణ్ కుమార్ ఏసీబీకి చిక్కిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ కేసులో భాగంగా కరీంనగర్లోని ఆయన ఇళ్లలో నిర్వహించిన సోదాల్లో రూ.4 కోట్లకు పైగా అక్రమాస్తులు బయటపడటం సంచలనం సృష్టించింది. ఒక ప్రభుత్వ ఉద్యోగి ఇంత భారీగా అక్రమ సంపాదన చేయడం ప్రజలను షాక్కు గురిచేసింది.

## జీతాలు ఉన్నా... లంచాల పైనే దృష్టి

ప్రభుత్వ ఉద్యోగులకు మంచి జీతాలు, సదుపాయాలు ఉన్నప్పటికీ, కొందరు అధికారులు ఇంకా లంచాలపై ఆశపడటం ఆశ్చర్యకరం.

## జీతాలు సరిపోవడం లేదా..

జీతాలు సరిపోవడం లేదు అనే వాదనను కారణంగా చూపుతూ అవినీతికి పాల్పడటం ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. నిజానికి ఇది కేవలం ఆర్థిక అవసరం కాకుండా, అధికారం దుర్వినియోగం అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## ప్రజలపై భారం,సేవలకు లంచం తప్పదా?

సాధారణ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినప్పుడు,తమ పనులు త్వరగా పూర్తవ్వాలంటే లంచం ఇవ్వాల్సిందే అనే పరిస్థితి నెలకొంటోంది. భూమి రికార్డులు, లైసెన్సులు, అనుమతులు వంటి పనుల్లో లంచం లేకుండా ఫైళ్లు కదలవని అభిప్రాయం బలపడుతోంది. దీని వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## ఏసీబీ చర్యలు -- కానీ మారని పరిస్థితి...

ఏసీబీ అధికారులు వరుస దాడులు, ట్రాప్లు నిర్వహిస్తూ అవినీతి అధికారులను పట్టుకుంటున్నప్పటికీ, ఇటువంటి ఘటనలు తగ్గడం లేదు. పట్టుబడుతున్న కేసులు కేవలం బయటపడినవే గాని, ఇంకా బయటపడని అవినీతి ఎంత ఉందో అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

## కఠిన చర్యలే మార్గం..

అవినీతిని పూర్తిగా అరికట్టాలంటే కేవలం అరెస్టులు సరిపోవని, వేగవంతమైన విచారణ, కఠిన శిక్షలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత పెంచడం, డిజిటల్ వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల నుంచి ఫిర్యాదులను ప్రోత్సహించడం వంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## ప్రజల నమ్మకం నిలబెట్టాలి...

ప్రభుత్వంపై ప్రజల నమ్మకం నిలబడాలంటే అవినీతి అధికారులపై నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకోవాలి. లేకపోతే "లంచం లేకుండా పని జరగదు" అనే భావన మరింత బలపడే ప్రమాదం ఉంది. తాజా ఘటనలు ప్రభుత్వానికి హెచ్చరికగా భావించి, వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పుకోవచ్చు,

# కడుపునొప్పి భరించలేక ఎస్సై భార్య ఆత్మహత్య

కరీంనగర్ క్రైం,మార్చి 18,(ప్రజాజ్యోతి) : తీవ్ర కడుపునొప్పిని భరించలేక ఓ ఎస్సై భార్య ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన కరీంనగర్లో చోటుచేసుకుంది.ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ భార్య దివ్య మంగళవారం విషపూరితమైన గన్నేరు పప్పు దంచి తిన్నట్లు సమాచారం.దీనితో ఆమెకు తీవ్ర అస్వస్థత కలగగా,కుటుంబ సభ్యులు వెంటనే కరీంనగర్లోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.పరిస్థితి విషమించడంతో ఆమెను హైదరాబాద్కు తరలించగా,అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మరణించారు.సంఘటన వివరాల ప్రకారం,వన్ టౌన్ పరిధిలోని హనుమాన్ నగర్లో నివసిస్తున్న దివ్య కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నట్లు తెలిసింది.ఈ నొప్పిని తట్టుకోలేకనే ఆమె ఈ దారుణానికి పాల్పడినట్లు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. అయితే ఆత్మహత్యకు గల అసలు కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చంద్రశేఖర్ -- దివ్య దంపతులకు ఇద్దరు చిన్నారులు ఉన్నారు.చిన్న వయసులోనే తల్లిని కోల్పోయిన ఆ పిల్లలను చూసి స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనతో కుటుంబ సభ్యుల్లో విషాద వాతావరణం నెలకొంది.



# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 49 మంది మందు బాబులకు జరిమానాలు

**వేములవాడ,మార్చ్,18:ప్రజాజ్యోతి.**
వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా,ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 49 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు ఈరోజు కోర్టులో ప్రవేశపెట్టగా 35 మందికి 2000 రూపాయల జరిమాన,14 మందికి 4000 రూపాయల జరిమా నాలువిధిస్తు ,వేములవాడ మేజిస్ట్రేట్, జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు..
వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.
ఈసందర్భంగా,సి..ఐ,మాట్లాడుతూ,ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ



అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని ,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉగాదిపండుగ,జెండావిశిష్టత

**వేములవాడ,మార్చ్,18:ప్రజాజ్యోతి.**
నూతన సంవత్సర ఆరంభం (విజయ ప్రతీక)... తెలుగు రాష్ట్రాలలో ఉగాదిని నూతన సంవత్సరంగా జరుపు కుంటాం. పురాణాల ప్రకారం, ఈ రోజే బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించాడని నమ్ముతారు. కాషాయ రంగు త్యాగానికి, పవిత్రతకు, ధర్మానికి చిహ్నం. కొత్త సంవత్సరం అంతా ధర్మబద్ధంగా, విజయవంతంగా సాగాలని కోరుకుంటూ ఇంటి౯ై ధ్వజాన్ని ఎగురవేస్తారు.
చారిత్రక నేపథ్యం (విజయ సంకల్పం)... చారిత్రక కోణంలో చూస్తే, ఈ రోజును విజయ దినంగా కూడా భావిస్తారు. శాలివాహన చక్రవర్తి శకులను జయించి 'శాలివాహన శకం' ప్రారంభించిన శుభసందర్భం ఇది. ధ్వజం అనేది విజయానికి గుర్తు. ప్రతి ఇంటిపై ఈ జెండాను ఉంచడం ద్వారా ఆ కుటుంబం యొక్క రక్షణ మరియు ఐక్యతను చాటుతారు.
ఆధ్యాత్మిక అర్థం... కాషాయం అంటే సూర్యోదయ కిరణాల రంగు. ఇది చీకటిని (అజ్ఞానాన్ని) తొలగించి వెలుగును (జ్ఞానాన్ని) ప్రసాదించే రంగు. హిందూ సంప్రదాయంలో జెండాను 'కేతువు' అని పిలుస్తారు. ఇంటి పైన జెండా ఎగురవేయడం వల్ల దుష్టశక్తులు దరిచేరవని, దైవ రక్షణ ఉంటుందని భక్తుల నమ్మకం.పండుగ అలంకరణలో భాగం.
సాధారణంగా ఉగాదినాడు గుమ్మాలకు మామిడి తోరణాలు, వేప రెమ్మలతో పాటు




ఇంటి కప్పు పైన లేదా బాల్కనీలో కాషాయ జెండాను కడతారు. ఇది ఇంటికి ఒక పవిత్రమైన రూపాన్ని ఇస్తుంది. ధ్వజం కట్టేటప్పుడు జెండా శుభ్రంగా, చిరగకుండా ఉండాలి.సాధారణంగా దీనిపై 'ఓం' కారము లేదా హనుమంతుడి చిహ్నం ఉంటుంది. జెండాను ఎత్తైన ప్రదేశంలో గాలికి రెపరెపలాడేలా కట్టడం శుభప్రదంగా భావిస్తారు.

# జామేమస్జిద్,లోయువకుల,ఆధ్వర్యంలోఇఫ్తార్,విందు

**వేములవాడ,మార్చ్,18:ప్రజాజ్యోతి.**
పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా వేములవాడ పట్టణం లోని ఉప్పుగడ్డ జామే మస్జిద్ లో యువత అత్యంత భక్తిశ్రద్ధలతో ఇఫ్తార్ విందును నిర్వహించారు. ఇన్ఫ్లెన్సర్ సోహెల్ ఖాన్. ఫరీద్ బాబా. ఆయన్. సమీర్.బాబా. అబుసుఫియాన్. ఫైజాన్. అంకూష్.ఇబ్రహీం. అమన్ షేక్. మరియు మహమ్మద్ అబ్దుల్ రఫీక్ నాయకత్వంలో ఈ కార్యక్రమం బుధవారం నాడు సాయంత్రం ఘనంగా ఏర్పాటు చేశారు ముస్లిం సోదరులు
రోజంతా ఉపవాసం ఉన్న భక్తులందరూ ప్రార్థనలు చేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జామే మస్జిద్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, యువత సేవా మార్గంలో నడవడం తమకు గొప్ప సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
అనంతరం, ముస్లిం మత పెద్దలు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అబ్దుల్ రజాక్



మాజీ కో ఆప్షన్ సర్వర్ అలీ. (బాబున్) పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పై తప్పుడు ప్రచారాలు

### ఆపాలి : మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్

**వేములవాడ,మార్చ్,18:ప్రజాజ్యోతి.**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్పై తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఆది శీనన్న ధరించే వాచ్ కోటి రూపాయలదని కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా, వివిధ ఛానళ్లలో ఫేక్ న్యూస్ ద్వారా ప్రచారం చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఈ నకిలీ ప్రచారాల వెనుక కేటీఆర్, హరీష్ రావుల హస్తముందని ఆరోపించారు. ప్రజల్లో నిత్యం ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే ప్రజానాయకుడైన ఆది శ్రీనివాస్పై బురదజల్లే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. సాధారణ కార్యకర్తగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, నేడు ప్రభుత్వ విప్గా రాష్ట్రవ్యాప్తంగా మన్ననలు పొందుతున్న నాయకుడు ఆది శ్రీనివాస్ అని కొనియాడారు.
బీసీ నాయకుడిగా ఎదుగుతున్న ఆయనపై అసత్య ప్రచారాలు చేయడం దురదృష్టకరం అని అన్నారు. తప్పుడు వార్తలను ప్రసారం చేసిన టీవీ యాజమాన్యం వెంటనే క్షమాపణలు చెప్పాలని కనికరపు రాకేష్ డిమాండ్ చేశారు.



# సర్పంచ్‌లపై అగ్రవర్ణాల పెత్తనం ఎందుకు?

**ముస్తాబాద్, మార్చి 18 ( ప్రజా జ్యోతి):**
ముస్తాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌ల ద్వారా ఎన్నికైన సర్పంచ్‌లకు సంఘం తరఫున శుభాకాంక్షలు తెలిపారు.



మండలంలో రిజర్వేషన్ అవకాశాల ద్వారా గెలుపొందిన ఎస్సీ, ఎస్టీ సర్పంచ్‌లపై అగ్రవర్ణ పెత్తందారులు తెరవెనుక ప్రభావం చూపుతూ, బీసీల ద్వారా అవమానించే పరిస్థితులు నెలకొన్నాయని మండిపడ్డారు. ఎస్సీ సర్పంచ్‌లపై పెత్తనం చేయడం, వారి అధికారాలను అణచివేయడం భారత రాజ్యాంగం మరియు పంచాయతీరాజ్ చట్టాలకు విరుద్ధమని స్పష్టం చేశారు.
ఇలాంటి చర్యలు సామాజిక సమానత్వానికి ఆటంకం కలిగించడమే కాకుండా, స్థానిక ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరుస్తాయని పేర్కొన్నారు. ఆధిపత్య కులాలకు చెందిన కొందరు వ్యక్తులు రిజర్వేషన్ ద్వారా ఎన్నికైన సర్పంచ్‌ల బాధ్యతల్లో జోక్యం చేసుకుంటూ, వారి తరఫున నిర్ణయాలు తీసుకోవడం లేదా వారిని కేవలం సంతకాలకే పరిమితం చేయడం వంటి అవమానకర చర్యలు కొనసాగుతున్నాయని ఆరోపించారు.ఇది 73వ రాజ్యాంగ సవరణతో పాటు పంచాయతీరాజ్ చట్టాలకు వ్యతిరేకమని వారు అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజాప్రతినిధులను అణగదొక్కే ప్రయత్నాలు ఇక కొనసాగవని హెచ్చరించారు.
ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులను అవమానించే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, అలాంటి వారిని సహించబోమని స్పష్టం చేశారు.
దళిత బంధు రెండవ విడుత నిధులు వెంటనే విడుదల చేయాలి

# ఎంపీడీవో కి వినతి పత్రం అందజేత

**జమ్మికుంట, మార్చి18 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మండలంలో దళితబంధు పథకం రెండో విడుత నిధుల విడుదలలో జరుగుతున్న జాప్యంపై బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు మండిపడ్డారు పడ్డారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మ ను కలిసి వెంటనే నిధులను విడుదల చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. నాయకులు మాట్లాడుతూ.. ఇప్పటికే ఎంపికైన లబ్ధిదారులు రెండో విడుత నిధుల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. నిధులు ఆలస్యం కావడంతో వారు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన పథకం లక్ష్యాలను సాధించాలంటే వెంటనే నిధులను విడుదల చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆమె హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కార్యదర్శి చిలివేరు శ్రీకాంత్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వేల్పుల చందు యాదవ్ మండల నాయకులు పలువురు నాయకులు సందీప్,సాగర్,తిరుపతి కార్యకర్తలు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షల కేంద్రాల్లో సీపీ ఆకస్మిక తనిఖీలు

**కరీంనగర్ క్రైం,మార్చి 18,ప్రజాజ్యోతి:**
పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా నగరంలోని పలు పరీక్షా కేంద్రాలను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల నిఘాను పరిశీలించారు.ప్రతి కేంద్రంలో 'స్టాటిక్ ఫోర్స్'తో పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు.విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీల్లో పోలీస్ కమిషనర్ తో విద్యాశాఖ అధికారులు, పోలీసులు ఉన్నారు,



# నాంపల్లి సెకండ్ అంగన్వాడి కేంద్రంలో కమిటీ మీటింగ్



### ముఖ్యఅతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ వాసాల లావణ్య

**వేములవాడ,మార్చ్,18:ప్రజాజ్యోతి.**
వేములవాడ లోని నాంపల్లి,5 వార్డు,కౌన్సిలర్ వాసాల లావణ్య డాక్టర్. శ్రీనివాస్ అధ్యక్షతన కమిటీ మీటింగ్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు గర్భిణీలో క్రమం తప్పకుండా ఆకుకూరలు, పాలు,పండ్లు,కూరగాయలు ప్రతినెల తీసుకోని బరువు పెరగాలని ఏఎన్ఎం సుజన మరియు అంగన్వాడి టీచర్ వివరించారు. మరియు అన్నప్రాసన అక్షరభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ కే వనిత ఆధ్వర్యంలో అతిధులను ఘనంగాసన్మానించారు.ఈ కార్యక్రమంలోూశ్రీఎంఎ సుజన, ఆశా వర్కర్ శ్యామల, లావణ్య, పిల్లలు, తల్లులు, గ్రామస్తులు భూముల.మల్లేశం, బొజ్జ.మల్లేశం మరియు ఖశ్రీఎంఎ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**సుల్తానాబాద్, మార్చి 18(ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పథకాలు సాధించారు. ఈనెల 16న కరీంనగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు కట విభాగంలో ఏ తరుణ్, వి మనోబిరామ్, జతిన్, ధనుష్ బంగారు పథకాలు సాధించగా కట విభాగంలో మైత్ర వరుణ్, అనీష్,రిత్విక్,రజత,కాంస్యం పథకాలు సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కనకేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

# కనగర్తి పాఠశాలలో ఉగాది వేడుకలు

**కోనరావుపేట, మార్చి.18(ప్రజా జ్యోతి)** కొనరావుపేట మండలం కనగర్తిలోని ప్రాథమిక పాఠశాలలోముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు రఘుపతి, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉగాది పండుగ తెలుగు సంవత్సర ప్రారంభం గురించి విద్యార్థులకు వివరించారు. ఉగాది పచ్చడి తయారు చేసివిద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శపాఠశాల చైర్మన్ బెంద్రం జ్యోతి, అంగన్వాడీ టీచర్ మధుర,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రైతు భరోసా పథకానికి దరఖాస్తులు ఆహ్వానం

**సుల్తానాబాద్, మార్చి 18: (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "రైతు భరోసా" పథకం (యాసంగి 2025-26) కింద అర్హులైన రైతులకు ఆర్థిక సహాయం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతోందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

ఈ మేరకు మండలంలోని రైతులకు సూచిస్తూ, 28-02-2026 వరకు కొత్త పట్టు పాస్‌బుక్ పొందిన రైతులు కూడా ఈ పథకానికి అర్హులని వెల్లడించారు. అర్హులైన రైతులు తమ వివరాలను వెంటనే రైతు వేదికలో లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు కోసం రైతులు రైతు భరోసా అప్లికేషన్ ఫారం, పాస్‌బుక్ (పీపీబీ) ప్రతులు, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ మొదటి పేజీ లేదా క్యాన్సిల్ చెక్, మొబైల్ నంబర్ వంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. ఇప్పటికే రైతు భరోసా కింద నిధులు ఖాతాల్లో జమ అవుతున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు.



# నారాయణపూర్‌లో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు



**సుల్తానాబాద్, మార్చి 18: (ప్రజా జ్యోతి)** మండలంలోని నారాయణపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద బోనాల ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఇటీవల నిర్మించిన ఆలయంలో నిర్వహించిన ఈ వేడుకల్లో అంబేద్కర్ కాలనీకి చెందిన మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు.

ఈ సందర్భంగా డప్పు చప్పుళ్ల నడుమ భక్తులు ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. సంప్రదాయ వేషధారణలో మహిళలు తలపై అలంకరించిన బోనాలు మోసుకుంటూ ఆలయానికి చేరుకోవడం ఆకట్టుకుంది. ఊరంతా పండుగ వాతావరణంలో మునిగిపోయి, భక్తి పరవశంతో కళకళలాడింది.

ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి మహామంగళ హారతులు అందించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామంలో శాంతి, సౌభాగ్యం నెలకొలవాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజలు, మహిళా లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా బోనాలు జరుపుకున్నారు.

# రజక కుటుంబంపై దాడి ఆలస్యంగా వెలుగులోకి



**సుల్తానాబాద్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి):**
ఎలిగేడు మండలం బురహన్ మియాపేట గ్రామంలో రజక కులానికి చెందిన కుటుంబంపై జరిగిన దాడి ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన చంద్రగిరి పరిశరాములు కుటుంబం ఆదివారం సాయంత్రం పోచమ్మ బోనాలు నిర్వహించుకుని ఇంట్లో సంబరాలు జరుపుకుంటున్న సమయంలో, అదే గ్రామానికి చెందిన అగ్రకులానికి చెందిన వ్యక్తులు అకస్మాత్తుగా కర్రలతో దాడి చేసినట్లు బాధితులు ఆరోపించారు.

ఈ దాడిలో గోదెల వెంకటరెడ్డి, గోదెల సాయినాథ్ రెడ్డి, గాదె రాం నరసింహారెడ్డి, గాదె బుచ్చిరెడ్డి, గోదెల సంజీవ రెడ్డి, మారం హరీష్ రెడ్డి, మాడుగుల శ్రీనివాస్ రెడ్డి, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, మాడుగుల సంపత్ రెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు. ఘటనలో పలువురు గాయపడినట్లు సమాచారం.

సమాచారం అందుకున్న నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి పూర్తి వివరాలు సేకరించారు. అనంతరం దాడికి పాల్పడిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎలిగేడు పోలీస్ స్టేషన్ ఎస్సైతో ఫోన్‌లో మాట్లాడి ఘటన తీవ్రతను వివరించినట్లు తెలిపారు.

ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన నాయకులు, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాతంగి రేవంత్, మండల అధ్యక్షుడు ఆవునూరు సతీష్, ఎంజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఎదుళ్ల శంకరయ్య మహారాజ్, కాదాసీ రమేష్, ప్రేమ్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిరోధక టీకాల తనిఖీ



**గంభీరావుపేట మార్చి 18 (ప్రజా జ్యోతి):**
గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం తనిఖీల లో భాగంగా , గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం తనిఖీ నిర్వహించినారు. ఈ తనిఖీలలో వ్యాక్సిన్ నిలువల వ్యాక్సిన్ క్యారియర్ను శీతలీకరణ పరిశీలించి, టీకా ఇచ్చిన వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాల్సిందిగా సూచిస్తూ, ఉపకేంద్ర పరిధిలో గల 0-5 సంవత్సరాల పిల్లలకు సరైన కాలంలో టీకాలు ఇప్పించవలసిందిగా మరియు కేంద్ర ఆరోగ్య పథకాల నిర్దేశిత లక్ష్యాలు సాధించవలసిందిగా వైద్య సిబ్బందికి దిశా నిర్దేశించినారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, డాక్టర్ అభినయ్, సి హెచ్ ఓ రమేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రాచర్ల గొల్లపల్లిలో రంజాన్ తోపాల పంపిణీ....



**. ఎల్లారెడ్డిపేట మార్చి 18 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలం లోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో బుధవారం రోజు న రంజాన్ సందర్భంగా ముస్లిం పేద మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి సాంప్రదాయాలకు అనుగుణంగా ఈద్ ముబారక్ ఈద్ ఖా తోఫా చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారాయణరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్ల శ్రీనివాస్ అంది బాబయ్య గోగుర్ శ్రీనివాస్ రెడ్డి ముద్ర కోళ్ల సాయి ప్రేమ్ ఎండి షాకీం పాల్గొన్నారు.

# మసీదు వంటశాల కోసం అవసరమైన ప్రధాన సామాగ్రి



**మాజీ సర్పంచ్ వనపర్తి మల్లయ్య**

శంకరపట్నం: మార్చి 18 (ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కరీంపేట గ్రామంలో మాజీ సర్పంచ్ వనపర్తి మల్లయ్య గారి తల్లిదండ్రుల వనపర్తి మల్లమ్మ రాజయ్య జ్ఞాపకార్థంగా కరీంపేట్ లోని మసీద్ కు మసీదులలో ఇఫ్తార్ విందులు, సామూహిక వంటల కోసం అవసరమైన వంట సామాగ్రి, పాత్రలను సమకూర్చడం మత సామరస్యానికి ప్రతీక. స్థానిక మాజీ సర్పంచ్ వనపర్తి మల్లయ్య గారు అందజేశారు. ఈ సందర్భంగా వనపర్తి మల్లయ్య గారు రంజాన్, పండుగల సందర్భంగా మసీదుల వద్ద వంట ఏర్పాట్లు కోసం ముస్లిం సోదరులఐక్యతకుదోహదపడతాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీలత-రమేష్ మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బసవయ్య గౌడ్ మాజీ ఉపసర్పంచ్ చింతం కుమారస్వామి ప్రజా ప్రతినిధులు అశోక్,అనిల్,హరీశ్,ప్రసాద్, దామోదర్,దాశి,రాజయ్య,మల్లేశం తిరుపతి ,భూమయ్య, స్వామి శంకరయ్య, భిక్షపతి ,గ్రామ ముస్లిం సోదర,సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు

# రాచర్ల బాకూరు పల్లె లో ఉచిత వైద్య శిబిరం

**ఎల్లారెడ్డిపేట మార్చి 18( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బాకూరు పల్లె గ్రామపంచాయతీ లో బుధవారం ఉదయం ఉచిత పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచి బొడ్డు జయశ్రీ భాగ్యరాజ్ ఉపసర్పంచి పడిగల రవీందర్ గుప్తా పాలకవర్గ సభ్యులు ప్రారంభించారు. పశువులకు గాలుకుంటి వ్యాధితో సోకకుండా టీకాలు వ్యాక్సిన్ను అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ రైతులు పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని పశుసంపదను పెంచి దేశ ఆర్థిక స్వావలంబనకు తోడ్పడాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి రేణుక వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఎలక్ట్రికల్ ఫోర్మేన్‌ల ట్రాన్స్ఫర్లకు కదలిక

**- త్వరలో వెబ్ కౌన్సెలింగ్**

**రామగిరి, మార్చి 18 (ప్రజాజ్యోతి) :** దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఎలక్ట్రికల్ ఫోర్మేన్ డిప్లొమా హోల్డర్స్ అండర్‌గ్రౌండ్ నుంచి సర్ఫేస్ ట్రాన్స్ఫర్ల సమస్యకు పరిష్కారం దిశగా కదలికలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ఎలక్ట్రికల్ ఫోర్మేన్ డిప్లొమా హోల్డర్స్ సంఘం ప్రతినిధులు బుధవారం హైదరాబాద్ లో డైరెక్టర్ (ఈ అండ్ ఎం), డైరెక్టర్ (పా), జీఎం (పర్సనల్)లకు వినతిపత్రం అందజేశారు. వినతిపై స్పందించిన యాజమాన్యం, సీనియారిటీ ప్రాతిపదికన వెబ్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపింది. దీంతో చాలా కాలంగా ఎదురు చూస్తున్న ఉద్యోగుల్లో ఆశలు మళ్లీ చిగురించాయి. ఈ ప్రక్రియ త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేస్తామని గుర్తింపు సంఘం - ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ కోరిమీ రాజ్‌కుమార్, కొత్తగూడెం బ్రాంచ్ సెక్రటరీ రమణమూర్తి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అన్ని ఏరియాల ఎలక్ట్రికల్ ఫోర్మేన్ డిప్లొమా హోల్డర్స్ సంఘ ప్రతినిధులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమస్య త్వరగా పరిష్కారం కావాలని ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




# క్వార్టర్ల కౌన్సిలింగ్‌పై కార్మికుల అనాసక్తి

**- క్వార్టర్ల కేటాయింపులో స్పష్టత లోపం...**

**- ప్రక్రియలో పారదర్శకతపై అనుమానాలు**

**- శిథిలావస్థలో వందల క్వార్టర్లు**

**- పీనల్ రెంట్‌తో వినియోగంలోకి తేవాలనీ విజ్ఞప్తులు**

**రామగిరి, మార్చి 18 (ప్రజాజ్యోతి) :** ఒమగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ప్రాంతాల్లో ఉద్యోగులకు కేటాయించే క్వార్టర్ల వ్యవహారం స్పష్టత లోపంతో చర్చనీయాంశంగా మారుతోంది. అధికారికంగా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నప్పటికీ, ఉద్యోగుల్లో ఆశించిన స్థాయిలో స్పందన కనిపించకపోవడం గమనార్హం.

రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ఆదేశాల మేరకు సెంటినరీ కాలనీలో ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపుకోసం బుధవారం సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించారు. మొత్తం 185 ఖాళీ క్వార్టర్లు ఉన్నప్పటికీ, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కోసం కేవలం 34 మంది మాత్రమే దరఖాస్తు చేయడం, అందులో 12 మంది మాత్రమే హాజరై 10 మంది క్వాటర్లను ఎంపిక చేసుకోవడం ఈ ప్రక్రియపై ఉద్యోగుల్లో ఆసక్తి తగ్గిన సంకేతాలను ఇస్తోంది.



**కౌన్సిలింగ్‌పై ఆసక్తి ఎందుకు తగ్గింది ?**

భారీగా ఖాళీలు ఉన్నప్పటికీ స్పందన తక్కువగా ఉండటం వెనుక పలు కారణాలు ఉన్నాయని భావిస్తున్నారు. క్వార్టర్ల స్థితి, సౌకర్యాలపై ఉన్న సందేహాలు, కేటాయింపు విధానంపై స్పష్టత లేకపోవడం ఉద్యోగులను వెనక్కి నెడుతున్నాయని సమాచారం.

**ప్రక్రియలో పారదర్శకత అవసరం :**

క్వార్టర్ల కేటాయింపులో పూర్తి స్థాయి పారదర్శకత, స్పష్టమైన మార్గదర్శకాలు అవసరమని కార్మికులు అభిప్రాయపడుతున్నారు. కౌన్సిలింగ్ ప్రక్రియ మరింత విశ్వసనీయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**శిథిలావస్థలో వందల క్వార్టర్లు :**

సెంటినరీ కాలనీలో పెద్ద సంఖ్యలో క్వార్టర్లు ఏళ్ల తరబడి ఖాళీగా ఉండటం మరో సమస్యగా మారింది. నిర్వహణ లేక, నివసించేవారు లేకపోవడంతో ఇవి క్రమంగా శిథిలావస్థకు చేరుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు.

**పీనల్ రెంట్‌తో వినియోగంలోకి తేవాలన్న సూచనలు :**

ఈ నేపథ్యంలో, ఖాళీగా ఉన్న క్వార్టర్లను నామమాత్రపు రేట్లతో 'పీనల్ రెంట్' కింద కిరాయికి ఇవ్వడం ద్వారా వాటిని వినియోగంలోకి తేవాలని సూచనలు వస్తున్నాయి. ఇలా చేస్తే క్వార్టర్ల పరిరక్షణతో పాటు సంస్థకు ఆదాయం కూడా లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

ఇదిలా ఉండగా, ఎంపికైన ఉద్యోగులకు త్వరలో కేటాయింపు పత్రాలు అందజేస్తామని ఎస్టేటుజియం యం. రామ్మోహన్ తెలిపారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు, సంబంధిత విభాగాధికారులు పాల్గొన్నారు. మొత్తంగా చూస్తే, క్వార్టర్ల కేటాయింపు ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చాల్సిన అవసరం ఉందని స్పష్టమవుతోంది. ఉద్యోగుల నమ్మకాన్ని పెంపొందించే చర్యలు తీసుకుంటే మాత్రమే ఈ వ్యవస్థ సక్రమంగా పనిచేసే అవకాశం ఉంది.

# ప్రభుత్వ విప్ పై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**ఫేక్ న్యూస్ వెనుక బిఆర్ఎస్ నాయకుల హస్తం**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరబోయిని తిరుపతి యాదవ్.**

**కోనరావుపేట, మార్చి. 18(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పై సోషల్ మీడియాలో సాగుతున్న తప్పుడు ప్రచారాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరబోయిన తిరుపతి యాదవ్, తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాజకీయ లబ్ధి కోసం ప్రజా నాయకుడి వ్యక్తిత్వాన్ని కించపరచడం సిగ్గుచేటని మండిపడ్డారు.

**ఫేక్ న్యూస్ వెనుక కుట్ర**

ఆది శ్రీనివాస్ ధరించే వాచ్ విలువ కోటి రూపాయలంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని, ఇది పూర్తిగా ఫేక్ న్యూస్ అని ఆయన స్పష్టం చేశారు.

ఈ అసత్య ప్రచారాల వెనుక మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావుల హస్తం ఉందని తిరుపతి ఆరోపించారు. ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుండి ఎదిగిన బీసీ నాయకుడి ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఇటువంటి కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు వార్తలను ప్రసారం చేసిన సదరు టీవీ ఛానల్ యాజమాన్యం వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడిపై బురదజల్లడం దురదృష్టకరం. రాజకీయాల్లో నిర్మాణాత్మక విమర్శలు ఉండాలి తప్ప, వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సరికాదు.



వీరబోయిన తిరుపతి యాదవ్

తప్పుడు ప్రచారాలు మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతు పక్షపాతి టైగర్ రాంరెడ్డి

**- ఘనంగా మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి జయంతి వేడుకలు**

**రామగిరి మార్చి 18 (ప్రజాజ్యోతి) :** రైతు పక్షపాతి టైగర్ రాంరెడ్డి అని బీజేపీ మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి జయంతిని బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండు లక్ష్మణ్ మాట్లాడుతూ 1994-99 వరకు మంథని ఎమ్మెల్యేగా పనిచేసిన రాంరెడ్డి సాగునీరు, విద్యుత్ తీకరణకు పెద్దపీట వేసి రైతు పక్షపాతిగా నిలిచిపోయారని, ఆయన ఈ ప్రాంత రైతన్న గారికి చేసిన సేవలు ఎప్పటికీ మరవలేనివని కొనియాడారు. ప్రజల సమస్యలపై స్పందించే నాయకుడిగా టైగర్ రాంరెడ్డిగా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తోట్ల రాజు, నాంసాని మహేష్, చిదురాల శివ, కొత్త కమలాకర్, ఎండీ జానీ, మైదం సందీప్, ముక్కెర మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



# ముస్లింలకు తోఫా పంపిణీ చేసిన ఉల్లేంగుల సేవట్రస్ట్ చేర్మెన్ ఏకానందం

**తిమ్మాపూర్ మార్చి 18 ( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామ పంచాయతీలో ఉల్లేంగుల సేవ ట్రస్ట్ చెర్మెన్ ఉల్లేంగుల ఏకానందం ఆధ్వర్యంలో రంజాన్ కానుకగా ముస్లింలకు తోఫా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవట్రస్టు డైరెక్టర్ ఉల్లేంగుల నవీన్,బి ఆర్ ఎస్ నాయకులు అడిచెర్ల సత్యనారాయణ,ఎడ్ల అంజిరెడ్డి,నేదునూరి గంగారాజం,కల్లెపెల్లి శ్రీనివాస్,బండారి కుమార్,గవ్వ వంశీధర్ రెడ్డి, మడుపు శ్రీనివాస్ రెడ్డి,రిజ్వాన్,లడ్డు,అలాగే మైనారిటీ సోదరులు,సోదరీమణులు,పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తు ఉగాది పండగ



**ఎల్లారెడ్డిపేట (ప్రజా జ్యోతి ) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తు ఉగాది నిర్వహించారు. కిట్టు నాయక్ తండాప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు ముందస్తు ఉగాదిని నిర్వహించారు .రాజన్నపేట, రాచర్ల బొప్పాపూర్, ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు ఉగాది నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. కృష్ణ నాయక్ తండా, ప్రధానోపాధ్యాయురాలు సౌమ్య, రాజన్నపేట ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ గౌడ్ ,సదానందం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## జాన్సన్ పాఠశాలలో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు




**కరీంనగర్ టౌన్,మార్చి 18 (ప్రజాజ్యోతి )**
నగరంలోని కోరా జాన్సన్ పాఠశాలలో బుధవారం ఉదయం తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి అమ్మవారి విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి, కృష్ణుడి విగ్రహానికి పూలమాల అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉగాది పండుగ ప్రాముఖ్యతను ప్రతిబింబించే నృత్యాలతో ఆకట్టుకున్నారు. అనంతరం డైరెక్టర్లు హరికృష్ణ, సంతోష్ రెడ్డి మాట్లాడుతు విద్యార్థులకు పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది కొత్త ఆరంభాలకు నాంది అని, విద్యార్థుల జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షించారు.
పాఠశాల ప్రాంగణం మామిడి తోరణాలు, వేపపూలతో అలంకరించి ఉగాది వాతావరణాన్ని సృష్టించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉగాది పచ్చడిని ప్రసాదంగా పంపిణీ చేశారు.

## పోలీస్ ప్రెస్ నోట్.సి.ఐ. వీరప్రసాద్.

**వేములవాడ,మార్చ్,18:ప్రజాజ్యోతి.**
రంజాన్ పండుగను పురస్కరించుకుని శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా, ఈరోజు స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి రాణూరా శ్రీ శ్రీనివాసులు , సీఐ వీర ప్రసాద్ , ఎస్ఐ ఎల్ల గౌడ్, హాజరయ్యారు.
ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా ఎటువంటి అపోహలు, వివాదాలు రాకుండా పరస్పరం సహకరించుకోవాలని కోరారు. ప్రజలు ఎటువంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.
ముస్లిం మత పెద్దలు కూడా పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.




## కొత్తజీవితానికినాంది.తెలుగు వారిసంస్కృతి,సాంప్రదాయలకుప్రతిబింబం,ఉగాది

**వేములవాడ,మార్చ్,18:ప్రజాజ్యోతి.**
తెలుగు వారి నూతన సంవత్సర ఉగాది సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో ముందస్తుగా ఉగాది సంబరాల వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన నిర్వాహకులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు అందరికీ భక్ష్యాలు, ఉగాది పచ్చడి అందించడం జరిగింది. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు సామూహిక ఉగాది సాంప్రదాయక భోజనం చేయడం జరిగింది. తదుపరి పంచాంగ శ్రవణాన్ని విద్యార్థిచే చెప్పించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " ఉగాది తెలుగువారి సాంప్రదాయ నూతన సంవత్సరాది అని, చైత్ర శుద్ధ పాడ్యమి నాడు (వసంత రుతువు ప్రారంభంలో) బ్రహ్మదేవుడు సృష్టిని ఆరంభించాడని నమ్మకమని, అందుకే ఈ పండుగకు చాలా విశిష్టత ఉందని, షడ్రుచుల (తీపి, పులుపు, చేదు, కారం, ఉప్పు, వగరు) ఉగాది పచ్చడిని తీసుకోవడం, పంచాంగ శ్రవణం చేయడం, కొత్త పనులు ప్రారంభించడం ఈరోజు ప్రత్యేకతలని, పురాణాల ప్రకారం ఈరోజే బ్రహ్మదేవుడు సృష్టిని సృష్టించడం ప్రారంభించాడని, అందుకే ఇది కొత్త సంవత్సరంగా పరిగణింపబడుతుందని, వేప పువ్వు (చేదు- బాధ) బెల్లం (తీపి - సంతోషం) చింతపండు (పులుపు - నేర్పు) మామిడి ముక్క (వగరు - కొత్త సవాళ్లు) కారం, ఉప్పు కలిపి చేసే పచ్చడి జీవితంలోని కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఉగాది ఇస్తుందని, ఆ సంవత్సర కాలగణన, రాశి ఫలాలు, ప్రకృతి అనుకూలతలు, వర్షాధారాలను తెలుసుకోవడానికి పంచాంగ శ్రవణం వింటారని, వసంత రుతువు ప్రకృతిలో కొత్త చిగుళ్లు ,పూలు విరిసే సమయమని, ఇది ప్రకృతి, జీవితంలో కొత్త ఆశలకు సంకేతమని, ఉగాది రోజున కొత్త పనులు, వ్యాపారాలు ప్రారంభించడం, శుభకార్యాలు చేయడం శు





భప్రదంగా భావిస్తారని, ఉగాది పండుగ తెలుగు వారి సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ, కుటుంబ సభ్యులందరూ కలిసి జరుపుకునే వేడుక " అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి. లక్ష్మీనారాయణ, దాసరి. సుజాత, మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఈడుగు.లక్ష్మి, యదులపురపు స్వప్న మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి బహుమానం



**ముత్తారం మార్చి,18 (ప్రజాజ్యోతి)**
మండలంలోని ఓడెడ్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికలలో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన ప్రతి పేదింటి ఆడ బిడ్డలకు పెళ్ళికానుకగా రూ.10000/- అందజేస్తానని గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి హామీ ఇచ్చిన సందర్భంగా ఓడేడు గ్రామానికి చెందిన మారపెల్లి సారయ్య కూతురు అంజలి వివాహానికి హాజరై 10000 కానుకగా అందజేశారు, ఈ కార్యక్రమం చేస్తున్నందుకు ఓడేడు గ్రామ ప్రజలు గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి ని అభినందిస్తూ పేదింటి ఆడ బిడ్డ పెళ్లి కి 10 వేల రూపాయలు సాయం అందిస్తు అండగా ఉంటున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్, వార్డ్ మెంబర్స్ స్వప్న మహేందర్, నరెడ్ల రమేశ్, రత్న రాజేశ్వరి ఎల్లయ్య, రత్న రవీందర్, నాయకులు, దాసరి రవి, ముస్కె సదానందం, తీగల రాజేశ్వరరావు, కట్కూరి రాజిరెడ్డి, షేరు స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాంగ శ్రవణం

**తిమ్మాపూర్ మార్చి 18 ( ప్రజాజ్యోతి )**
తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా గురువారం ఉదయం 10-30 గంటలకు ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.
ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరతారు.అర్చకులు గోవర్ధన వెంకటాచార్యులు, గోవర్ధన శ్రీకాంతాచార్యులు పంచాగం శ్రవణం చేస్తారు. పరాభవ నామ సంవత్సరానికి సంబంధించి రాశుల వారీగా ఫలితాలు,గోచార, గ్రహస్థితులను వారు వివరిస్తారు. ఈ పంచాగణ శ్రవణానికి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కోరింది.

## ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తు ఉగాది వేడుకలు



**చొప్పదండి, మార్చి 18 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం ఆర్నకొండ జడ్పీహెచ్ఎస్ లో బుధవారం ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు దీక్షితుల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు సంవత్సరం మొదటి రోజున ఉగాది పండుగను తెలుగు మాట్లాడే ప్రజలు జరుపుకుంటారని అన్నారు. ఇది చైత్రమాస మొదటి రోజున వస్తుందని పేర్కొంటూ ఉగాది పండుగ ప్రత్యేకతల గురించి వివరించారు. ఉగాది పచ్చడి తయారు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. షడ్రుచుల మిశ్రమాన్ని ఉగాది పచ్చడి అని అంటారనీ, ఉగాది రోజు మొదటగా దీనిని సేవించిన తర్వాత ఏవైనా తింటారని చెప్పారు. సంతోషం, బాధ, కోపం ,దుఃఖం అన్ని కలగలిపే సంవత్సరం లో ఉంటాయని తెలుపుటకు పచ్చడిని తీసుకుంటారన్నారు. ఉగాది రోజు ఏ నూతన కార్యక్రమం ప్రారంభించిన ఎటువంటి ఆటంకం లేకుండా సజావుగా జరుగుతాయని విశ్వసిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కానిగంటి రాజమౌళి, గంగాధర్, వెంకటేశ్వరరావు, ప్రార్థన, శ్రీకాంత్, ఉమాదేవి ,అనిత, లక్ష్మి, కిషన్ ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కాగా రాగంపేట ప్రాథమిక పాఠశాలలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది ముందస్తు వేడుకలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రవీందర్, అంగన్వాడి టీచర్ సరోజన, ఉపాధ్యాయులు శంకరయ్య, విజయలక్ష్మి, కనకయ్య, విద్యార్థులు పాల్గొన్నారు. రాగంపేట జెడ్ పి హెచ్ ఎస్ లోను ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు దినకర్, ఉపాధ్యాయులు కర్ర వెంకటరామిరెడ్డి, సావిత్రి దేవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో మైతాపూర్‌లో ఘనంగా ఉచిత ఎముకల బలపరీక్ష శిబిరం




**రాయికల్, మార్చి 18 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో శ్రీ సత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత ఎముకల బలపరీక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ శ్వేత సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్, ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్ రెడ్డి, అలాగే గ్రామంలోని 12 మంది వార్డు సభ్యులు హాజరై శిబిరాన్ని విజయవంతం చేశారు. శిబిరంలో ఆర్ఎంపీ వైద్యులు సమీర్, గంగాధర్, రామకృష్ణ (బండి), దేశవేణి శ్రీను, పాలడుగు లింగారెడ్డి పాల్గొని గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించారు. మొత్తం 200 మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.

గ్రామ పెద్దలు గన్నె రాజిరెడ్డి, స్వామి రెడ్డి, బొమ్మెన ప్రకాష్ తదితరులు ఈ కార్యక్రమానికి సహకరించి శిబిరం సజావుగా సాగేందుకు తోడ్పడ్డారు. గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా సర్పంచ్ నాగమణి రాజేష్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు



**ఎండపల్లి,మార్చి 18 (ప్రజా జ్యోతి** మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గుల్లకోటలో బుధవారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందారి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు,చైత్ర శుద్ధ పాఢ్యమి నాడు ప్రకృతితో మార్పులతో పాటు నూతన ఆశలతో ఆశయాలతో జరుపుకునే పండుగ ఉగాది అని, షడ్రుచులు తీపి, పులుపు, కారం, ఉప్పు, చేదు వగరు కలయికతో చేసే ఉగాది పచ్చడి జీవితంలోని కష్ట సుఖాలను సమదృష్టిలో స్వీకరించాలనే సందేశాన్ని, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందనే విషయాన్ని వేద పండితులు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల రంగాచార్యులచే పంచాంగ శ్రవణం, ఉగాది పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించి,మంత్రోచ్ఛరణ గావించడం జరిగింది,ఈ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ చేసి పరాభవ నామ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి,మాలతి,శ్రీలత, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు,

## స్కానింగ్ సెంటర్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి



**జగిత్యాల ప్రతినిధి ,మార్చి18,(ప్రజాజ్యోతి)..** జగిత్యాల లోని పలు స్కానింగ్ సెంటర్లను మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ చేసి ఆడ ,మగ అని చెప్పడం చట్టరీత్యా నేరమని, స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ మిషన్స్ మరియు డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయా అని పరిశీలించారు. ఫారం ఎఫ్ లు ప్రతినెల 5వ తారీఖు లోపు వారికి కేటాయించబడిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రశ లలో సబ్మిట్ చేయవలసిందిగా ఆదేశించారు. ఫారం ఎఫ్ లు ఆన్లైన్, ఆఫ్లైన్లో ఒకే విధంగా ఉండాలన్నారు. లింగ నిర్ధారణ చేసేటప్పుడు పేషంట్లకు కనపడే విధంగా ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు – లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయి అను ఫ్లెక్సీ బోర్డులు , ఫోం బోర్డులు ఏర్పాటు చేయవలెనని తెలిపారు. ఈ నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేసినచో జరిమానా విధించబడడమే కాకుండా గర్భిణీ, మినహా ప్రోత్సహించిన వారిపై కూడా జరిమానా మరియు మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని, వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దు చేస్తామని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారికి నోటీసులు జారీ చేయబడతాయన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు







**రాయికల్, మార్చి 18 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎం. చందన ఆధ్వర్యంలో, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధ్యక్షతన ఈ కమిటీ ఏర్పాటు చేయబడింది. 16 మంది సభ్యులతో ఏర్పాటైన ఈ కమిటీ, గ్రామంలోని పిల్లల హక్కులను కాపాడటం, వారు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా పనిచేయనుంది. గ్రామ సభలో ఈ మేరకు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎం. చందన మాట్లాడుతూ, గ్రామంలో బాలికల సమస్యలను గుర్తించి పరిష్కరించడంతో పాటు ప్రమాదకర పరిస్థితులను తొలగించేందుకు కమిటీ కృషి చేయాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు సంబంధిత శాఖల్లో నమోదు చేసుకోవడం, పుట్టిన పిల్లలకు సమయానుకూలంగా టీకాలు వేయించడం, ప్రతి చిన్నారి స్కూల్లో నమోదు కావడం మరియు డ్రాప్‌ఔట్ లేకుండా చూడాలని తెలిపారు. అలాగే ఆధునిక సమాజంలో పెరుగుతున్న నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, పిల్లల రక్షణ బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని పేర్కొన్నారు. పిల్లలపై ఎలాంటి అన్యాయం జరిగినా వెంటనే కమిషన్‌కు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా పిల్లల కోసం రూపొందించిన ఆడియో క్లిప్‌ను ఆవిష్కరించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజ్‌కుమార్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు శివకుమార్, సీడీపీఓ మమత, రూరల్ సీఐ సుధాకర్, ఎస్సై సుధీర్ రావు జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరీష్, డీహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ కొండయ్య, సూపర్వైజర్ అనూహ్య, గ్రామ సర్పంచ్ పరాచ శంకర్, ఉప సర్పంచ్ కుర్ర మల్లయ్య, గ్రామ కార్యదర్శి మౌనిక, ఐకేపీ సీఏ దేవరావు, స్కూల్ హెడ్‌మాస్టర్ శ్రీనివాస్, అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పెద్దలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు తెలిపారు.

# శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయ కమిటీ ఎన్నిక



**గొల్లపెల్లి మార్చి 18 ప్రజాజ్యోతి** గొల్లపెల్లి మండల కేంద్రంలో బుధవారం ఒక అరుదైన శుభప్రదమైన ఘట్టం చోటుచేసుకుంది సుమారు మూడు దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయ కమిటీని గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఆలయ అభివృద్ధి నిర్వహణ కోసం బాధ్యులుగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా అనంతుల భూమయ్యఉపాధ్యక్షులుగా శాతల్ల లక్ష్మణ్ అంకం భూమయ్యప్రధాన కార్యదర్శిగా గడ్డం గంగాధర్కార్యదర్శులుగా గంగాధర మధుసూదన్ ఒడ్డు రవికోశాధికారిగా కాలువ శ్రీనివాస్సహాయ కోశాధికారి అంకం సతీష్ కార్యవర్గ సభ్యులు గా కొలగాని ఉమేష్ ఆవుల వెంకటేష్ వేల్పుల రామాలయ ఉత్సాహ కమిటీ ఎన్నిక ప్రధాన కమిటీతో పాటు ఆలయ ఉత్సవాలను కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా ఉత్సాహ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఆలయ ప్రధాన సలహా దారులుగా తాడూరి సత్యనారాయణ గురుజల బుచ్చిరెడ్డి కట్ట మహేష్ ఉత్సాహ కమిటీ అధ్యక్షులుగా తాడూరి వంశీకృష్ణ ఉపాధ్యక్షులుగా సంఘం కళ్యాణ్ ప్రధాన కార్యదర్శిగా చెవుల మద్ది శ్రీనివాస్ కోశాధికారిగా బత్తి వేణి మధు కార్యవర్గ సభ్యులుగా బుచ్చిరెడ్డి శ్యాంసుందర్ రమేష్ కొమురయ్య అనిల్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ పదవి కాలం ఇప్పటినుండి రెండు సంవత్సరాలు కొనసాగుతుందని గ్రామ పెద్దలు నిర్ణయించారు ఈ నిర్ణయానికి కట్టుబడి కమిటీ సభ్యులు ఉంటారని తెలిపారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు భూమయ్య మాట్లాడుతూ ఇప్పటినుండి రామాలయ అభివృద్ధి కొరకు కృషి చేస్తామని నాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పు చెప్పిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరజ సతీష్ రెడ్డి ముస్కు లింగారెడ్డి కొండల్ రెడ్డి నారాయణరెడ్డి చెన్నాడి ఉమేష్ రావు రాజబాబు చాడ వెంకటరమణ ఆవుల రాజశేఖర్ గంగాధర నరేష్ సిరికొండ శ్రీనివాస్ సిరికొండ తిరుపతి ఎనగందుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ 'సింహాచలం' తాటిపల్లి అప్పన్న క్షేత్రం



**జగిత్యాల రూరల్ మార్చి 18 ప్రజాజ్యోతి :** భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారం, 'తెలంగాణ సింహాచలం'గా ప్రసిద్ధిగాంచిన తాటిపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి (అప్పన్న) దేవాలయం నేడు పాలకుల ఆదరణ కోసం ఎదురుచూస్తోంది. జగిత్యాల రూరల్ మండల పరిధిలోని తాటిపల్లి గుట్టల్లో వెలసిన ఈ పురాతన క్షేత్రం, ఆధ్యాత్మికతతో పాటు చారిత్రక సంపదకు నిలయంగా ఉంది. చారిత్రక వైభవం – చాళుక్యుల శిల్పకళఈ ఆలయంలోని విగ్రహాలు క్రీస్తుశకం 9, 10వ శతాబ్దాలకు చెందిన చాళుక్య శిల్పకళా రీతిని ప్రతిబింబిస్తాయి. ప్రధాన దైవం నరసింహ స్వామితో పాటు ఇక్కడ కొలువై ఉన్న విష్ణువు, గణపతి, భైరవ విగ్రహాలు అత్యంత ప్రాచీనమైనవి. వేల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ గుహాలయాలు మరియు శిలలు ఆనాటి శిల్పుల నైపుణ్యానికి సజీవ సాక్ష్యాలు. ఆధ్యాత్మిక విశిష్టతఅప్పన్న స్వామిభక్తులు ఈ స్వామిని ఎంతో ప్రేమగా 'అప్పన్న' అని పిలుచుకుంటారు. ఉగాది జాతరప్రతి ఏటా ఉగాది పర్వదినాన ఇక్కడ వైభవంగా జాతర జరుగుతుంది. కొత్త పంచాంగ శ్రవణం వినేందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి భక్తులు తరలివస్తారు. కోర్కెల దేవుడు తమ కష్టాలను కడతేర్చే దేవుడిగా ఈ ప్రాంత ప్రజలకు అప్పన్న స్వామిపై అచంచలమైన విశ్వాసం ఉంది. అభివృద్ధి చెందాల్సిన అంశాలు ఇంతటి ఘన చరిత్ర కలిగిన క్షేత్రం పర్యాటక కేంద్రంగా మారే అవకాశం ఉన్నప్పటికీ, ఆశించిన స్థాయిలో సౌకర్యాలు లేవని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఘాట్ రోడ్డు,రవాణా గుట్టపైకి వెళ్లేందుకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలి. పర్యాటక హబ్ ఈ ప్రాంతాన్ని పురావస్తు శాఖ గుర్తించి, చాళుక్య శిల్పాలను సంరక్షించాల్సిన అవసరం ఉంది. భక్తుల వసతులుజాతర సమయంలో వచ్చే వేలాది మంది భక్తుల కోసం నీడ, తాగునీరు మరియు వసతి గదుల నిర్మాణం చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

తెలంగాణ సింహాచలంగా పేరుగాంచిన తాటిపల్లి అప్పన్న క్షేత్రాన్ని ప్రభుత్వం ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తే, ఇది రాష్ట్రంలోనే ఒక ప్రముఖ పుణ్యక్షేత్రంగా పర్యాటక ప్రాంతంగా వెలుగొందుతుంది.

## మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని బుజ్జగించేందుకు రంగంలోకి అధిష్ఠానం...

**జగిత్యాల (ప్రతినిధి,మార్చి18, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామంచోటు చేసుకుంది. మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని బుజ్జగించే ప్రయత్నంలో భాగంగా ఏఐసీసీ సభ్యుడు కత్తి వెంకటస్వామి ఆయన నివాసానికి వెళ్లి సమావేశమయ్యారు. ఈ భేటీ సుమారు 30 నిమిషాల పాటు కొనసాగింది.సమావేశం అనంతరం కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ, అధిష్ఠానం ఆదేశాల మేరకు తాను జీవన్‌రెడ్డి ఇంటికి వచ్చానని తెలిపారు. దాదాపు 40 ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన, నాయకుడైన జీవన్‌రెడ్డిని పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోదని స్పష్టం చేశారు. ప్రస్తుతం జీవన్‌రెడ్డి తీవ్ర ఆవేదనలో ఉన్నారని పేర్కొన్నారు.జీవన్‌రెడ్డితో జరిగిన చర్చల్లో వచ్చిన అంశాలను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తానని, త్వరలోనే సమస్యకు పరిష్కారం కనుగొనే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ పరిణామం జిల్లాలో కాంగ్రెస్ రాజకీయాల్లో మరింత చర్చనీయాంశంగా మారింది. అధిష్ఠానం తీసుకునే నిర్ణయాలపై కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆసక్తి నెలకొంది.

## ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు.. ఒకరి బైండోవర్

**కథలాపూర్, మార్చి18(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై దుర్భాషలాడుతూ సోషల్ మీడియాలో పోస్టు చేసిన ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు కథలాపూర్ పోలీసులు తెలిపారు. తాండ్రియలకు చెందిన మంచాల మహేష్ అనే వ్యక్తి శాసనసభ్యుడు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను నుదుర్భాషలాడుతూ వాట్సప్ గ్రూపులో ఇటీవల పోస్టుచేశాడు. ఈ విషయం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ దృష్టికిరాగా, ఆయన కథలాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోస్టు చేసిన మహేష్‌ను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టు ఎమ్మార్వో ముందు బైండోవర్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన సర్పంచ్ మల్లేష్ గౌడ్.

### విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి




**ఎండపల్లి,మార్చి 18,(ప్రజా జ్యోతి)** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ అన్నారు. బుధవారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఉపాధ్యాయ బృందం, ఉన్నారు

## తడిచెత్త పొడిచెత్త వేరుచేయడంపై అవగాహన



**రాయికల్, మార్చి 18 (ప్రజా జ్యోతి)** రాయికల్ పట్టణంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం 9వ వార్డులో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, కమిషనర్ కీర్తి నాగరాజు, కౌన్సిలర్ బత్తిని మహేశ్వరిలు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తవ్విన సిసి రోడ్లు పరిశీలించారు. డ్రైనేజీ పూడికతీత, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని నాగరాజు, మచ్చ శేఖర్, బత్తిని భూమయ్య, రాజేష్, బొద్దుల శివ, వార్డు అధికారి సుష్మ, ఆర్పి శ్యామల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో మెరిసిన బుగ్గారం విద్యార్థులు



**బుగ్గారం మార్చ్ 18 (ప్రజాజ్యోతి ):** మండలంలోని పలు పాఠశాలలకు చెందిన ముగ్గురు విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి సీట్లు సాధించారు. తాజాగా వెలువడిన ఫలితాల్లో మంచి ర్యాంకులు సాధించి గురువులు, తల్లిదండ్రుల ప్రశంసలు అందుకున్నారు. మండలానికి మంచి పేరు తీసుకువచ్చిన ఈ విద్యార్థుల విజయంపై స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.మండల కేంద్రానికి చెందిన కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుతున్న నక్క గౌరీనాథ్ (తండ్రి: శంకర్) ఐదవ తరగతి నుంచే కృషి, పట్టుదలతో చదివి నవోదయలో సీటు సాధించాడు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహమే తన విజయానికి కారణమని విద్యార్థి తెలిపారు.అలాగే సిరికొండకు చెందిన ప్రజ్ఞ ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న కుంట మణిదీప్ (తండ్రి మహేష్), అవుల శ్రీహాన్స్ (తండ్రి సుధీర్)లు కూడా క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించి సీట్లు దక్కించుకున్నారు. చిన్న వయస్సులోనే ప్రతిభ కనబరిచిన వీరు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు సాధించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను అభినందించాయి. కళ్యాణి పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్ రహమాన్, ప్రిన్సిపాల్ పంజాల తిరుపతి, ప్రజ్ఞ పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్ విద్యార్థుల విజయాన్ని ప్రశంసించారు. ఇలాంటి విజయాలు ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సహ విద్యార్థులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ 'సింహాచలం' తాటిపల్లి అప్పన్న క్షేత్రం



**జగిత్యాల రూరల్ మార్చి 18 ప్రజజ్యోతి :** భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారం, 'తెలంగాణ సింహాచలం'గా ప్రసిద్ధిగాంచిన తాటిపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి (అప్పన్న) దేవాలయం నేడు పాలకుల ఆదరణ కోసం ఎదురుచూస్తోంది. జగిత్యాల రూరల్ మండల పరిధిలోని తాటిపల్లి గుట్టల్లో వెలసిన ఈ పురాతన క్షేత్రం, ఆధ్యాత్మికతతో పాటు చారిత్రక సంపదకు నిలయంగా ఉంది.

చారిత్రక వైభవం - చాళుక్యుల శిల్పకళ

ఈ ఆలయంలోని విగ్రహాలు క్రీస్తుశకం 9, 10వ శతాబ్దాలకు చెందిన చాళుక్య శిల్పకళా రీతిని ప్రతిబింబిస్తాయి. ప్రధాన దైవం నరసింహ స్వామితో పాటు ఇక్కడ కొలువై ఉన్న విష్ణువు, గణపతి, భైరవ విగ్రహాలు అత్యంత ప్రాచీనమైనవి. వేల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ గుహాలయాలు మరియు శిలలు ఆనాటి శిల్పుల నైపుణ్యానికి సజీవ సాక్ష్యాలు.

ఆధ్యాత్మిక విశిష్టతఅప్పన్న స్వామి

భక్తులు ఈ స్వామిని ఎంతో ప్రేమగా 'అప్పన్న' అని పిలుచుకుంటారు. ఉగాది జాతరప్రతి ఏటా ఉగాది పర్వదినాన ఇక్కడ వైభవంగా జాతర జరుగుతుంది. కొత్త పంచాంగ శ్రవణం వినేందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి భక్తులు తరలివస్తారు.

కోర్కెల దేవుడు

తమ కష్టాలను కడతేర్చే దేవుడిగా ఈ ప్రాంత ప్రజలకు అప్పన్న స్వామిపై అచంచలమైన విశ్వాసం ఉంది.

అభివృద్ధి చెందాల్సిన అంశాలు

ఇంతటి ఘన చరిత్ర కలిగిన క్షేత్రం పర్యాటక కేంద్రంగా మారే అవకాశం ఉన్నప్పటికీ, ఆశించిన స్థాయిలో సౌకర్యాలు లేవని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఘాట్ రోడ్డు,రవాణా గుట్టపైకి వెళ్లేందుకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలి.

పర్యాటక హబ్

ఈ ప్రాంతాన్ని పురావస్తు శాఖ గుర్తించి, చాళుక్య శిల్పాలను సంరక్షించాల్సిన అవసరం ఉంది.భక్తుల వసతులుజాతర సమయంలో వచ్చే వేలాది మంది భక్తుల కోసం నీడ, తాగునీరు మరియు వసతి గదుల నిర్మాణం చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

తెలంగాణ సింహాచలంగా పేరుగాంచిన తాటిపల్లి అప్పన్న క్షేత్రాన్ని ప్రభుత్వం ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తే, ఇది రాష్ట్రంలోనే ఒక ప్రముఖ పుణ్యక్షేత్రంగా పర్యాటక ప్రాంతంగా వెలుగొందుతుంది.

## యూట్యూబార్ వైష్ణవి హత్య కేసులో భర్త




**కోరుట్ల రూరల్, మార్చి 18,(ప్రజాజ్యోతి).** కోరుట్ల మండలానికి చెందిన యూట్యూబార్ వైష్ణవి హత్య కేసులో నిందితుడు భర్త ను కోరుట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మెట్ పెల్లి డీఎస్పీ రాములు మాట్లాడుతూ మాదాపూర్ గ్రామానికి చెందిన గంధం దుర్గ ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన కుమార్తె గంధం వైష్ణవి (20) ను ఆమె భర్త చిత్తారీ హరి బాబు హత్య చేసినట్లు ఫిర్యాదు అందించారని తెలిపారు.డీఎస్పీ రాములు తెలిపిన వివరాల ప్రకారం వైష్ణవి యూట్యూబ్ ద్వారా వీడియోలు తీస్తూ ఉండేది.సుమారు పది నెలల క్రితం హరిబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి వివాహం కోసం వచ్చాడు. వారి కుటుంబ సభ్యులు కట్నం ఇవ్వలేమని స్పష్టంగా తెలిపిన ఇద్దరి మధ్య పరిచయం పెరిగి ప్రేమ వివాహానికి దారీ తీసింది.అయితే హరి బాబు తల్లి లక్ష్మీ కట్నం లేకుండా వివాహానికి అభ్యంతరం తెలిపింది.కుటుంబ సభ్యుల మీద ఒత్తిడి తెచ్చేందుకు హరిబాబు విషం సేవించి ఆత్మహత్యాయత్నం చేసినట్లు పేర్కొన్నారు.చికిత్స అనంతరం కోలుకున్న అతడు వివాహం కోసం ఒత్తిడి చేయగా మొదట కుటుంబ సభ్యులు నిరాకరించారు. ఈ క్రమంలో గత సంవత్సరం మే 25 వ తేదీన వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో వైష్ణవి ,హరిబాబు ల వివాహం జరిగింది.అనంతరం వారు వైష్ణవి ఇంట్లోనే కాపురం పెట్టారు.కొంత కాలం తర్వాత హరిబాబు కట్నం కోరగా ఆ మొత్తని ఇచ్చి మాదాపూర్ గ్రామంలో రెండు గుంటల భూమి కొనుగోలు చేసినట్లు ఫిర్యాదుదారుడు తెలిపారు.అయినప్పటికీ వైష్ణవి ను మరో ఐదు లక్షల అదనపు కట్నం కోసం మానసికంగా ,శారీరకంగా వేధించినట్లు ఫిర్యాదుదారుడు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో అతని తల్లి లక్ష్మీ, అన్నయ్య లు ఆనంద్,అశోక్ లు కూడా హరిబాబు మీదికి ఒత్తిడి తెచ్చి ప్రేరేపించినట్లు ఆరోపించారు.సుమారు మూడు నెలల క్రితం నుండి వైష్ణవి గర్భవతిగా ఉన్నప్పటి నుండి వేధింపులు ఎక్కువ అయ్యాయని వెల్లడించారు.మార్చి 16 వ తేదీన రాత్రి 11 గంటల సమయంలో వైష్ణవి హరిబాబు గదిలో నిద్రకు వెళ్లగా,తెల్లవారు జామున నాలుగు గంటల సమయంలో శబ్దాలు వినిపించాయి అని,తలుపు తట్టిన తీయకపోవడంతో తిరిగి వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అనంతరం హరిబాబు తన భార్య వైష్ణవి నిద్రలో ఉండగానే కత్తితో దాడి చేసి గొంతు నులిమి హత్య చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.మార్చి 17 ఉదయం ఆరు గంటల సమయంలో హరిబాబు ఒంటరిగా బయటకు వచ్చి తన బజాజ్ మోటార్ సైకిల్ పై ఒంటరిగా వెళ్ళిపోయాడు.తర్వాత గది తలుపులు తెరిచి చూడగా వైష్ణవి రక్తపు మడుగులో పడిపోగా నుదుటి పై గాయాలు, మెడ పై గుర్తులు కనిపించాయి.వెంటనే ఆమెను కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లుగా తెలిపారు.హత్య అనంతరం హరిబాబు రాయికల్,మైతాపూర్ ప్రాంతాల్లో తిరుగుతూ కోనారావు పేట ఎక్స్ రోడ్డు సమీపంలోని ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇంటి మెట్ల కింద కత్తి,రక్తపు మరకలు ఉన్న దుస్తులను దాచినట్లు పోలీసులు గుర్తించారు.విశ్వసనీయ సమాచారం మేరకు అదే రోజు సాయంత్రం పోలీసులు నిందితుడి నీ అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి ఒప్పంద ప్రకటన ఆధారంగా పంచుల సమక్షంలో రికవరీ పంచనామా నిర్వహించి బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్,రక్తపు మరకలు ఉన్న కత్తి,నీలం రంగు జీన్స్ ప్యాంట్,నీలం రంగు టీ షర్ట్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతుండగా మిగతా నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టినట్లు డీఎస్పీ రాములు,కోరుట్ల సీఐ బి.సురేష్ బాబు, ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

## ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు..ఒకరి బైండోవర్

**కథలాపూర్, మార్చి18(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై దుర్భాషలాడుతూ సోషల్ మీడియాలో పోస్టు చేసిన ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు కథలాపూర్ పోలీసులు తెలిపారు. తాండ్రియలకు చెందిన మంచాల మహేష్ అనే వ్యక్తి శాసనసభ్యుడు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను నుదుర్భాషలాడుతూ వాట్సప్ గ్రూపులో ఇటీవల పోస్టుచేశాడు. ఈ విషయం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ దృష్టికిరాగా, ఆయన కథలాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోస్టు చేసిన మహేష్‌ను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టు ఎమ్మార్వో ముందు బైండోవర్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకం కు ఉచితంగా స్తంభాలు మీటర్లు ఇవ్వండి



**రాయికల్, మార్చి 18 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసినటువంటి నలభై అయిదు ఇంటి నిర్మాణం లకు సంబంధించిన వాటికి గ్రామంలో ముప్పది వరకు వివిధ స్థాయిల్లో పూర్తి కావస్తున్నా తరుణములో వాటికి విద్యుత్ మీటర్లు ఉచితంగా ఇవ్వాలని మరియు వారి వారి ఇంటి నిర్మాణంముల వరకు విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో వెంటనే వారి వారి ఇంటి నిర్మాణం ముల వరకు విద్యుత్ స్తంభాలు వేయాలని మరియు వాటికి వైయిరింగు చేయాలని వెంటనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు అందరికీ ఉచితంగా విద్యుత్ మీటర్ల ను అందచేయాలని గ్రామ ఎనిమిదో వార్డ్ సభ్యులు బూస గంగ మల్లయ్య మరియు మూడవ వార్డ్ సభ్యులు అనుమల్ల రమ సత్యనారాయణ లు కలిసి రాయికల్ విద్యుత్ ఏ ఈ నవీన్ కలిసి వారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అనుమల్ల సత్యనారాయణ లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకం కు ఉచితంగా స్తంభాలు మీటర్లు ఇవ్వండి



**రాయికల్, మార్చి 18 (ప్రజా జ్యోతి)**
రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసినటువంటి నలభై అయిదు ఇంటి నిర్మాణం లకు సంబంధించిన వాటికి గ్రామంలో ముప్పది వరకు వివిధ స్థాయిల్లో పూర్తి కావస్తున్నా తరుణములో వాటికి విద్యుత్ మీటర్లు ఉచితంగా ఇవ్వాలని మరియు వారి వారి ఇంటి నిర్మాణంముల వరకు విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో వెంటనే వారి వారి ఇంటి నిర్మాణం ముల వరకు విద్యుత్ స్తంభాలు వేయాలని మరియు వాటికి వైయిరింగు చేయాలని వెంటనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు అందరికీ ఉచితంగా విద్యుత్ మీటర్ల ను అందచేయాలని గ్రామ ఎనిమిదో వార్డ్ సభ్యులు బూస గంగ మల్లయ్య మరియు మూడవ వార్డ్ సభ్యులు అనుమల్ల రమ సత్యనారాయణ లు కలిసి రాయికల్ విద్యుత్ ఏ ఈ నవీన్ కలిసి వారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అనుమల్ల సత్యనారాయణ లు పాల్గొన్నారు.

# యూట్యూబార్ వైష్ణవి హత్య కేసులో భర్త అరెస్ట్..



**కోరుట్ల రూరల్, మార్చి 18,(ప్రజాజ్యోతి).**
కోరుట్ల మండలానికి చెందిన యూట్యూబార్ వైష్ణవి హత్య కేసులో నిందితుడు భర్త ను కోరుట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మెట్ పెల్లి డీఎస్పీ రాములు మాట్లాడుతూ మాదాపూర్ గ్రామానికి చెందిన గంధం దుర్గ ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన కుమార్తె గంధం వైష్ణవి (20) ను ఆమె భర్త చిత్తారీ హరి బాబు హత్య చేసినట్లు ఫిర్యాదు అందించారని తెలిపారు.డీఎస్పీ రాములు తెలిపిన వివరాల ప్రకారం వైష్ణవి యూట్యూబ్ ద్వారా వీడియోలు తీస్తూ ఉండేది.సుమారు పది నెలల క్రితం హరిబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి వివాహం కోసం వచ్చాడు. వారి కుటుంబ సభ్యులు కట్నం ఇవ్వలేమని స్పష్టంగా తెలిపిన ఇద్దరి మధ్య పరిచయం పెరిగి ప్రేమ వివాహానికి దారీ తీసింది.అయితే హరి బాబు తల్లి లక్ష్మీ కట్నం లేకుండా వివాహానికి అభ్యంతరం తెలిపింది.కుటుంబ సభ్యుల మీద ఒత్తిడి తెచ్చేందుకు హరిబాబు విషం సేవించి ఆత్మహత్యాయత్నం చేసినట్లు పేర్కొన్నారు.చికిత్స అనంతరం కోలుకున్న అతడు వివాహం కోసం ఒత్తిడి చేయగా మొదట కుటుంబ సభ్యులు నిరాకరించారు. ఈ క్రమంలో గత సంవత్సరం మే 25 వ తేదీన వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో వైష్ణవి ,హరిబాబు ల వివాహం జరిగింది.అనంతరం వారు వైష్ణవి ఇంట్లోనే కాపురం పెట్టారు.కొంత కాలం తర్వాత హరిబాబు కట్నం కోరగా ఆ మొత్తని ఇచ్చి మాదాపూర్ గ్రామంలో రెండు గుంటల భూమి కొనుగోలు చేసినట్లు ఎ ా ర్యా ద ం దా ం ం డ ం తెలిపారు.అయినప్పటికీ వైష్ణవి ను మరో ఐదు లక్షల అదనపు కట్నం కోసం మానసికంగా ,శారీరకంగా వేధించినట్లు ఫిర్యాదుదారుడు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో అతని తల్లి లక్ష్మీ, అన్నయ్య లు ఆనంద్,అశోక్ లు కూడా హరిబాబు మీదికి ఒత్తిడి తెచ్చి ప్రేరేపించినట్లు ఆరోపించారు.సుమారు మూడు నెలల క్రితం నుండి వైష్ణవి గర్భవతిగా ఉన్నప్పటి నుండి వేధింపులు ఎక్కువ అయ్యాయని వెల్లడించారు.మార్చి 16 వ తేదీన రాత్రి 11 గంటల సమయంలో వైష్ణవి హరిబాబు గదిలో నిద్రకు వెళ్లగా,తెల్లవారు జామున నాలుగు గంటల సమయంలో శబ్దాలు వినిపించాయి అని,తలుపు తట్టిన తీయకపోవడంతో తిరిగి వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అనంతరం హరిబాబు తన భార్య వైష్ణవి నిద్రలో ఉండగానే కత్తితో దాడి చేసి గొంతు నులిమి హత్య చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.మార్చి 17 ఉదయం ఆరు గంటల సమయంలో హరిబాబు ఒంటరిగా బయటకు వచ్చి తన బజాజ్ మోటార్ సైకిల్ పై ఒంటరిగా వెళ్ళిపోయాడు.తర్వాత గది తలుపులు తెరిచి చూడగా వైష్ణవి రక్తపు మడుగులో పడిపోగా నుదుటి పై గాయాలు, మెడ పై గుర్తులు కనిపించాయి.వెంటనే ఆమెను కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లుగా తెలిపారు.హత్య అనంతరం హరిబాబు రాయికల్,మైతాపూర్ ప్రాంతాల్లో తిరుగుతూ కోనారావు పేట ఎక్స్ రోడ్డు సమీపంలోని ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇంటి మెట్ల కింద కత్తి,రక్తపు మరకలు ఉన్న దుస్తులను దాచినట్లు పోలీసులు గుర్తించారు.విశ్వసనీయ సమాచారం మేరకు అదే రోజు సాయంత్రం పోలీసులు నిందితుడి నీ అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి ఒప్పంద ప్రకటన ఆధారంగా పంచుల సమక్షంలో రికవరీ పంచనామా నిర్వహించి బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్,రక్తపు మరకలు ఉన్న కత్తి,నీలం రంగు జీన్స్ ప్యాంట్,నీలం రంగు టీ షర్ట్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతుండగా మిగతా నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టినట్లు డీఎస్పీ రాములు,కోరుట్ల సీఐ బి.సురేష్ బాబు, ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

## నేరాల నియంత్రణపై ప్రజల్లో చైతన్యం - రంగసాగర్‌లో పోలీస్ కళా బృందం కార్యక్రమం



**బీర్ పూర్, మార్చి 18౹౹ప్రజా జ్యోతి ):**
జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం బీర్ పూర్ మండలం రంగసాగర్ గ్రామంలో పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు తమ ఆటపాటలు, జానపద కళారూపాలు మరియు నాటకాల ద్వారా సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ముఖ్యంగా సమాజంలో వేళ్లూనుకున్న మూఢనమ్మకాలు, పెరుగుతున్న సైబర్ నేరాలు, గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి విడమర్చి చెప్పారు. అలాగే ట్రాఫిక్ నియమాలను పాటించడం, నేరాల అదుపులో సిసి కెమెరాల ప్రాముఖ్యత మరియు సామాజిక రుగ్మతల నిర్మూలనపై ప్రజలను చైతన్య పరిచారు.ఈ కార్యక్రమంలో బీర్ పూర్ ఎస్సై రాజు, రంగసాగర్ గ్రామ సర్పంచ్ సాగర్, పోలీస్ కళాబృందం సభ్యులు, పోలీస్ సిబ్బంది మరియు గ్రామస్తులుపా౹౹ల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన వైస్ చైర్మన్

**మెట్ పల్లి, మార్చి 18(ప్రజా జ్యోతి):**
మానవత్వానికి నిదర్శనంగా మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ నిలిచారు. మీనాక్షి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రాజ్ మహమ్మద్‌కు అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరమవడంతో,ఓంకారి నవీన్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు.
ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి యువకుడు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఇది ఆయన చేసిన 9వ రక్తదానం కావడం విశేషం. ఆయన సేవలను పలువురు అభినందించారు.

## అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలు



**మెట్ పల్లి,మార్చి 18 (ప్రజా జ్యోతి):**
పట్టణంలోని పాత మండల పరిషత్ కార్యాలయంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నపూర్ణ అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల జగన్ గౌడ్ అధ్యక్షత వహించారు.
ముఖ్య అతిథిగా హాజరైన మైలారపు రాంబాబు, పుల్ల జగన్ గౌడ్ మరియు పుల్ల శ్రీనివాస్ గౌడ్‌లను శాలువాతో సన్మానించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ ప్రజలు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## రైతన్నకు చేయూత

## నేషనల్ సీడ్ కార్పొరేషన్ విత్తనాల పంపిణీ

**ప్రజా జ్యోతి ప్రతినిధి కోరుట్ల రూరల్ మార్చి 18:**




కోరుట్ల మండలంలోని సర్వరాజు పల్లి గ్రామంలో జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి లత నేషనల్ సీడ్ కార్పొరేషన్ ద్వారా నాణ్యమైన ఐదు రకాల కూరగాయల విత్తనాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోనే సర్వరాజ్ పల్లి గ్రామం కూరగాయల సాగులో ముందుందన్నారు. ఇంతకు మునుపు కొత్త రకాల కూరగాయల పెంపకంలో అనేక బహుమతులు సాధించారని అలాగే ఇప్పుడు కూడా మరెన్నో నాణ్యమైన కూరగాయలను పండించి. జిల్లాలోని ప్రథమ స్థానంలో నిలవాలని దానికోసం మా సహాయ సహకారాలు ఎప్పుడు మీ వెంటే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నత్తి రాజ్ కుమార్, ఉద్యాన విస్తరణ అధికారి అన్వేష్, పట్టు పరిశ్రమ అధికారి భరత్, ఉప సర్పంచ్ భూమేష్, కొక్కు ఎర్రన్న, కొక్కు నరసయ్య, బైరి రాజు, మంజుల మల్లేష్, కొక్కు రాజు, సంఘ గంగ మల్లయ్య, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన సర్పంచ్ మల్లేష్ గౌడ్



**ఎండపల్లి,మార్చి 18,(ప్రజా జ్యోతి)**
విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ అన్నారు. బుధవారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఉపాధ్యాయ బృందం, ఉన్నారు

## తడిచెత్త పొడిచెత్త వేరుచేయడంపై అవగాహన



**రాయికల్, మార్చి 18 (ప్రజా జ్యోతి)**
రాయికల్ పట్టణంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం 9వ వార్డులో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, కమిషనర్ కీర్తి నాగరాజు, కౌన్సిలర్ బత్తిని మహేశ్వరిలు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తవ్వినన సిసి రోడ్లు పరిశీలించారు. డ్రైనేజీ పూడికతీత, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని నాగరాజు, మచ్చ శేఖర్, బత్తిని భూమయ్య, రాజేష్, బొద్దుల శివ, వార్డు అధికారి సుష్మ, ఆర్పి శ్యామల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో మెరిసిన బుగ్గారం విద్యార్థులు



బుగ్గారం మార్చ్ 18 (ప్రజాజ్యోతి ): మండలంలోని పలు పాఠశాలలకు చెందిన ముగ్గురు విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి సీట్లు సాధించారు. తాజాగా వెలువడిన ఫలితాల్లో మంచి ర్యాంకులు సాధించి గురువులు, తల్లిదండ్రుల ప్రశంసలు అందుకున్నారు. మండలానికి మంచి పేరు తీసుకువచ్చిన ఈ విద్యార్థుల విజయంపై స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.మండల కేంద్రానికి చెందిన కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుతున్న నక్క గౌరీనాథ్ (తండ్రి: శంకర్) ఐదవ తరగతి నుంచే కృషి, పట్టుదలతో చదివి నవోదయలో సీటు సాధించాడు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహమే తన విజయానికి కారణమని విద్యార్థి తెలిపారు.అలాగే సిరికొండకు చెందిన ప్రజ్ఞ ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న కుంట మణిదీప్ (తండ్రి మహేష్), అవుల శ్రీహాన్స్ (తండ్రి సుధీర్)లు కూడా క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించి సీట్లు దక్కించుకున్నారు. చిన్న వయస్సులోనే ప్రతిభ కనబరిచిన వీరు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు సాధించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను అభినందించాయి. కళ్యాణి పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్ రహమాన్, ప్రిన్సిపాల్ పంజాల తిరుపతి, ప్రజ్ఞ పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్ విద్యార్థుల విజయాన్ని ప్రశంసించారు. ఇలాంటి విజయాలు ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సహ విద్యార్థులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.